## చైల్డ్ డెవలప్మెంట్ & పెడగోజి

1. ఓటిస్ సాధారణ మానసిక సామర్థ్యాల పరీక్ష ఒక.
   1. వ్యక్తిగత పరీక్ష, శాబ్దిక పరీక్ష, పేపర్ పెన్సిల్ పరీక్ష .
   2. సామూహిక పరీక్ష, శాబ్దిక పరీక్ష, వేగ పరీక్ష
   3. సామూహిక పరీక్ష, అశాబ్దిక పరీక్ష ,పేపర్ పెన్సిల్ పరీక్ష, శక్తి పరీక్ష.
   4. వ్యక్తిగత పరీక్ష, పేపర్ పెన్సిల్ పరీక్ష, వేగ పరీక్ష, అశాబ్దిక పరీక్ష.

2. రాము అనే పదవ తరగతి విద్యార్థి చాలా సరళంగా, సమతుల్యంగా కనిపిస్తుంటాడు ఎలాంటి ఒత్తిడికి, ఆందోళనకు కానీ లోను కాదు చిరాకును ప్రదర్శించదు అయినా ఈ ప్రవర్తనను ప్రభావితం చేయు గ్రంధి
   1. పియూష గ్రంధి 2. థైరాయిడ్ గ్రంధి
   3. ఎడ్రినల్ గ్రంధి 4. పారాథైరాయిడ్ గ్రంధి

3. ఉద్వేగ కెథార్సిస్ ' అంటే
   1) ఉద్వేగాలు ధారాపాతంగా ఉండే స్థితి
   2) ఉద్వేగాలు ఏర్పడని స్థితి
   3) ఉద్వేగ ఒత్తిడిని తగ్గించుకునే తనలోని నియంత్రణా స్థితి
   4) ఉద్వేగాలకు సంబంధించని స్థితి

4. ఒక బాలుడి వికాసదశకు సంబంధించి సరికాని వాక్యమేది
   1) పూర్వ బాల్యదశ – ఆత్మభావన ఏర్పడే దశ
   2) ఉత్తర బాల్యదశ అసాంఘిక వికాసానికి తొలిమెట్టు
   3) కౌమారదశ భిన్న లైంగిక ఆసక్తి
   4) యవ్వనారంభ దశ అలైంగిక జీవి లైంగికంగా మారడం

5. 5 సంవత్సరాల ఆకృతి యొక్క మానసిక వయసు 6 సంవత్సరాలు ప్రజ్ఞాలబ్ధి స్థిరం అనుకుంటే 10 సంవత్సరాల అప్పుడు ఆకృతి మానసిక వయస్సు ఎంత ఉంటుంది.
   1) 5సంవత్సరాలు 2) 6సంవత్సరాలు
   3) 10సంవత్సరాలు 4) 12సంవత్సరాలు

6. ఒక శిశువు ఏడుస్తున్న వేరొక శిశువుకు తన వద్ద ఉన్న బొమ్మను ఇవ్వడం ద్వారా ఓదార్చింది. ఓదార్చేందుకు ప్రయత్నించిన శిశువు ప్రవర్తన దేన్ని తెలుపుతుంది ?
   1) చలనాత్మక వికాసం
   2) సాంఘిక , ఉద్వేగ వికాసం
   3) ఉద్వేగ వికాసం మాత్రమే
   4) సాంఘిక వికాసం మాత్రమే

7. పియాజె ప్రకారము శిశువు యొక్క అభివృద్ధి?
   1) సంస్కృతిలోని జన్యుసంబంధ అంశాల ఫలితము
   2) సాంఘిక ప్రతిచర్య ఫలితము
   3) నియత విద్యా ఫలితం
   4) వ్యవస్థీకరణ & అనుకూలతల ఫలితము

8. పెరుగుదల, వికాసానికి సంబంధించి సరికానిది?
   1) పెరుగుదల పరిమాణాత్మకము & వికాసం గుణాత్మకము
   2) పెరుగుదల సంకుచితము & వికాసం విస్తృతం
   3) పెరుగుదల నిరంతరము వికాసం కౌమర దశ వరకు జరిగి ఆగిపోవును
   4) పెరుగుదల బహిర్గతము & వికాసం అంతర్గతము

9. ఒక మనో విజ్ఞాన శాస్త్రవేత్త విద్యార్థుల భాషా నైపుణ్యాల సాధనపై తల్లిదండ్రుల అక్షరాస్యత యొక్క ప్రభావమును అధ్యయనం చేశాడు ఇందులో తల్లిదండ్రుల అక్షరాస్యత అనేది
   1) పరతంత్ర చరము 2) స్వతంత్ర చరము
   3) మధ్యస్థ చరము 4) ప్రయోగ చరము

10. ఈ అభ్యసనా సిద్ధాంతం అభ్యసనాన్ని మానసిక సామర్థ్యాలు అవసరమైనటువంటి ప్రజ్ఞాత్మక కృత్యం గా చెప్పింది
   1) కార్యసాధక నిబంధనం 2) యత్నదోష సిద్ధాంతం
   3) అంతర్దృష్టి అభ్యసన 4)శాస్త్రీయ నిబంధనం

11. ఈ క్రింది వానిలో అభ్యసన విషయంలో నిజం కానిది
   1) ప్రవర్తనలో వచ్చు శాశ్వత మార్పు
   2) పునర్బలనం చెందిన ఆచరణ వల్ల ఏర్పడే శాశ్వత మార్పు
   3) అనుభవం శిక్షణ వల్ల ఏర్పడు శాశ్వత మార్పు
   4) పరిపక్వత వల్ల ఏర్పడే శాశ్వత మార్పు

12. విలంబిత ప్రతిచర్య పరికరం దేనికి సంబంధించినది
   1) శాబ్దిక పున:స్మరణ లో ధారణ ను కొలిచే పరికరం
   2) అశాబ్దిక పున:స్మరణలో ధారణను కొలిచే పరికరం
   3) క్రియాత్మక స్మృతి ని గుర్తించే పరికరం
   4) విస్మృతి శాతమును కొలుచు పరికరం

13. ఒక వ్యక్తి నేర్చుకుని పాటించే నిజాయితీ అనే లక్షణం ఆ వ్యక్తి యొక్క అన్ని చర్యలలోకి బదలాయించ పడుతుంది అని చెప్పే అభ్యసన బదలాయింపు సిద్ధాంతం.
   1) సమరూప మూలకాల సిద్ధాంతం
   2) సాధారణీకరణ సిద్ధాంతం 3) అంతర్దృష్టి సిద్ధాంతం
   4) ఆదర్శాల సిద్ధాంతం

14. సన్నివేశాల కల్పన ద్వారా అత్త వంతమైన సమ్మిళిత విద్యను అందించాలి అని పేర్కొన్నది
   1) NEP-2020 2) RTE-2009
   3) NCF-2005 4) APSCF-2011

15. చోమ్ స్కీ ప్రకారం పిల్లల భాషా వికాసం దశల సరియైన క్రమం?
   1) పూర్వ భాషా దశ, శబ్ద గ్రాహ్యదశ, శబ్ద అనుకరణ దశ, ముద్దుపలుకు దశ
   2) పూర్వ భాషా దశ, శబ్ద అనుకరణ దశ, శబ్ద గ్రాహ్యదశ, ముద్దుపలుకు దశ
   3) ముద్దుపలుకు దశ, శబ్ద గ్రాహ్యదశ, శబ్ద అనుకరణ దశ, పూర్వ భాషా దశ
   4) పూర్వ భాషా దశ, ముద్దుపలుకు దశ, శబ్ద అనుకరణ దశ, శబ్ద గ్రాహ్యదశ

16. RTE - 2009 ప్రకారం సరికానిది
   1) విద్యార్థి వయసు నిర్ధారణ జరగకపోతే ప్రధానోపాధ్యాయుడు ప్రవేశాన్ని తిరస్కరించవచ్చు
   2) మార్కులు తక్కువగా వచ్చు విద్యార్థులను అదే తరగతి లో ఉంచి మరలా బాగా చదివించాలి
   3) వికలాంగ విద్యార్థులను కూడా అదే పాఠశాలలో చేర్పించుకోవాలి
   1) 1 మాత్రమే 2) 1 మరియు 2
   3) 1,2 మరియు 3 4) 2 మాత్రమే



LIVEWORKSHEETS